విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

204726

మీకో పుస్తకం ఉచితం!

ముచ్చటైన మూడు రంగుల ముఖచిత్రంతో అందంగా ముద్రించబడిన జి ప మార్గం అనే పుస్తకం మీరు ఉచితంగా కావాలనుకొంటే మి చిరునామా మాకు తెల్పండి పోస్టు ఖర్చులు మే మే భరించి మీకా అందమైన పుస్తకాన్ని ఉచితంగా పంపుతాము

ఫార్ కార్నర్స్ పోసు బాక్సు 315
విజయవాడ 2 -Far Corners

సంపుటి 25 సంచిక 243 | విజయవాడ 20—12—75 శనివారం | 6 పేజీలు 25 పైసలు

క్యూబాకు వ్యతిరేకంగా సి.ఐ.ఎ. విద్రోహ చర్యలు

క్యూబా కమ్యూనిస్టుపార్టీ మహాసభలో ప్రధాన కార్యదర్శి ఫైడల్ కాస్ట్రో విమర్శ

హవానా, డిసెంబరు 19

క్యూబా సమైక్యతకు వ్యతిరేకంగా సి ఐ ఎ సాగించిన కుట్రలను ప్రధాన మంత్రి ఫైడల్ కాస్ట్రో తన్న కఠినంగా ఖండించారు.

తన్న రాజధాని హవానాలో ప్రారంభమైన క్యూబా కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి మహాసభలో కాస్ట్రో ఏడు గంటల సుదీర్ఘ ఉపన్యాసం చేశారు.

తనను యితర క్యూబా నాయకులను హత్య చేసేందుకు సి ఐ ఎ చేసిన ప్రయత్నాలు తన్నితలో కనిపని ఎదురనంతటివని పేర్కొన్నారు.

అమెరికా పార్లమెంట్ విదేశాల కమిటీ బయటపెట్టినదేగాక యింకా అనేక హత్యాయత్నాలు జరిగాయని చెప్పారు.

మహాసభలో దాదాపు 3000 మంది ప్రతినిధులు, 80 మంది విదేశీ సోదర ప్రతినిధులు పాల్గొంటున్నారు.

క్యూబా స్వాతంత్ర్యాన్ని, విప్లవాన్ని రక్షించడమేగాక స్వాయత్తవాద దాడులకు పాల్పడటానికి గురైన యితర ప్రజాతీయ దేశాలకు సహాయం చేయటంలో క్యూబా సైనికులు తమ ఒక్కొక్క దారపోశారని ఫైడల్ కాస్ట్రో ప్రకటించినప్పుడు ప్రతినిధులు సుదీర్ఘ హర్షధ్వానాలు చేశారు.

ప్రముఖ విప్లవోద్యమ చరిత్ర యీ అకుంఠిత దీక్షను, సాహసాన్ని, ధైర్యాన్ని తప్పకుండా గుర్తుంచుకుంటుంది.

"ఈనాడు క్యూబాలో ప్రతి సైనికుడు ఒక విప్లవకారుడే ఒక విప్లవ సైనికుడే" అని కాస్ట్రో ప్రకటించారు.

సి ఐ ఎ క్యూబాకలాపాలపై సెనెట్ విదేశాల కమిటి విచారణ జరిపితే ఇంకా అనేక హత్యాయత్నాలు జరిగాయని చెప్పారు.

మహాసభలో దాదాపు 3000 మంది ప్రతినిధులు, 80 మంది విదేశీ సోదర ప్రతినిధులు పాల్గొంటున్నారు.

క్యూబా స్వాతంత్ర్యాన్ని, విప్లవాన్ని రక్షించడానికి క్యూబా దాడులకు పాల్పడటానికి గురైన యితర ప్రజాతీయ దేశాలకు సహాయం చేయటంలో క్యూబా సైనికులు తమ రక్తాన్ని ధారపోశారని ఫైడల్ కాస్ట్రో ప్రకటించినప్పుడు ప్రతినిధులు సుదీర్ఘ హర్షధ్వానాలు చేశారు.

ప్రముఖ విప్లవోద్యమ చరిత్ర యీ అకుంఠిత దీక్షను, సాహసాన్ని, ధైర్యాన్ని తప్పకుండా గుర్తుంచుకుంటుంది.

"ఈనాడు క్యూబాలో ప్రతి సైనికుడు ఒక విప్లవకారుడే ఒక విప్లవ సైనికుడే" అని కాస్ట్రో ప్రకటించారు.

సి ఐ ఎ క్యూబాకలాపాలపై సెనెట్ విదేశాల కమిటి విచారణ జరిపితే ఇంకా అనేక హత్యాయత్నాలు జరిగాయని చెప్పారు.

ఎన్నాళ్లు చేసింది.

ఈ కేంద్రం విప్లవ ప్రతీఘాత కార్యకలాపాల కేంద్రాన్ని నడిపింది వారికి అవసరమైన ఆయుధాలను యితర పరికరాలను సరఫరా చేసింది.

అయితే వారి ఏజెంట్లను పట్టుకుని శిక్షించిన తర్వాత 1965 నుండి సి ఐ ఎ దొంగదెబ్బ తగ్గాయి

అప్పటినుండి విప్లవ ప్రతీఘాత ముఠాలుగా పనిచేయవలసిందిగా తన్నారిని సి ఐ ఎ ఆదేశించి డి. అయితే సకాలంలో తీసుకున్న చర్యల వలిత గా యీ కేంద్రం ఏమి చేయకుండాపోయింది

అక్కడ విధ్వంసక చర్యలతో పాటు దీర్ఘకాల ఎత్తుగడలను సి ఐ ఎ చేపట్టడం మొదలుపెట్టింది

విషపూరిత కలాలు, ప్రేలిపోయే సముద్రపు అలచిప్పలు యితర అతర్కరమైన వస్తువులను సి ఐ ఎ అనుసరించింది చరిత్రలో బహుశా ఇటువంటి ఎత్తుగడను ఎవరూ ఉపయోగించి వుండరు.

సోవియట్ సాయానికి కృతజ్ఞతలు

క్యూబా విప్లవానికి సోవియట్ యూనియన్ చేసిన సహాయానికి కాస్ట్రో హృదయపూర్వక అభినందనలు తెలియ చేశారు.

అనేక కొట్లాది రూపాయల విలువచేసే ఆయుధాలను సోవియట్ యూ యన్ తరుణంలో క్యూబా విప్లవాన్ని పరిరక్షించేందుకు సరఫరా చేసింది." అని కాస్ట్రో పేర్కొన్నారు.

శ్రీ రాజేశ్వరరావు శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 19

స్పానిష్ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు డోలారెస్ ఇబారురీ 80 వ జన్మదినోత్సవం సందర్భంగా ఈనెల 9 వతేదీన భారత కమ్యూనిస్టుపార్టీ తరపున వారి ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య రావు అమెకు హృదయపూర్వకశుభాకాంక్షలు తెలియజేస్తూ సందేశం పంపారు.

శ్రీ రాజేశ్వరరావు పంపిన సందేశంలో ఇలా వుంది:

"రెండు తరాల స్పానిష్ కమ్యూనిస్టుల పోరాట యోధురాలు, అసంఖ్యాక దేశభక్తులు, ప్రజాతంత్రవాదుల మీత్వం, కర్తవ్య పాయణత భావాలు, త్యాగాలు సత్ఫలితాలనిస్తున్న యీ సంవత్సరంలో మీ అమ్మ దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమైన విషయం. మీ దేశ ప్రజాస్వామ్యం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం 1930 దశకంలో మీరు చేసిన మహోజ్వల పోరాటం విజయం పాధి చేసినట్టే స్పెయిన్ పాసిజం తుదిమెడియల్లో వుంది. స్పెయిన్ ప్రజలు, యూరోప్‌లో విశ్వంభిస్తున్న శ్రామికవర్గం, ప్రజాతంత్ర వెల్లువల పడికిలి పోటుతో అది నుగ్గు నుగ్గు అవుతుంది వువ్వెత్తున్న కిల్కంభిస్తున్న ఈ కదిలికలకు వ్యతిరేకంగా ప్రాంకోలేని ఫ్రాంకోవాదం ఎన్నాళ్ళో నిలవలేదు ఐక్యంగా సోషలిజంపైపు పురోగమించే స్పెయిన్ అవిర్భవించనున్నది. విజయం తప్పదు"

"మీరు ఒనరించిన జీవితకాల మహోజ్వల పోరాటం ఫలితాలను మీరు కళ్ళారా చూడటం ప్రత్యేకంగా మాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నది పొట్యాన్ వంటి నా అనందదాయకమైన స్వేచ్ఛా యిత్తేన స్పెయిన్ అవిర్భావాన్ని కళ్ళారా చూడేందుకు మీరు చిరకాలం జీవించాలని మా ఆకాంక్ష" (పి ఎస్. ఎస్)

నూతన ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుపై చర్చలకు అనుమతి

పారిస్ మహాసభలో

పారిస్, డిసెంబర్ 19

నూతన ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుపై అంతర్జాతీయ స్థాయిలో చర్చలను కొనసాగించేందుకు అంతర్జాతీయ ఆర్థిక సహకార మహాసభ అనుమతి యిచ్చింది

ఇంధనం ముడిసరుకులు, అభివృద్ధి, ఆర్థిక పరిస్థితులపై ఏర్పాటుచేసిన నాలుగు కమిషన్‌లు చర్చలు కొనసాగించేందుకు అదేశాలివ్వడంపై రోజంతా జరిగిన చర్చల అనంతరం మహాసభ తన నిర్ణయాలను పొందుపరుస్తూ ఒక తుది ప్రకటనను విడుదల చేసింది

కమిషన్లలపని ఫిబ్రవరి 11 వ తేదీలోగా ప్రారంభం కావాలని మహాసభ కోరింది.

కమిషన్‌లపని సన్నాహాలను మహాసభ సభ్యులు, నాలుగు కమిషన్ల సభ్యుల సమావేశంలో సమీక్షించడం జరుగుతుంది అవసరమైతే మహాసభలో పాల్గొన్న దేశాలతో సంప్రదిస్తారు.

సన్నాహక మహాసభ అక్టోబర్ లో జరుపుకుంటున్న అనేక యూత్రాల ఎజెండాలో అధికార స్థాయి చర్చలను జనవరి 26 న తిరిగి సమావేశం జరుగుతుంది

మహాసభ సభ్యులైన సౌదీ అరేబియా, వెనుజులా ప్రతినిధులు విడివిడి గా చేసిన పరిశీలనలను సాధించామన్నారు

కమిషన్ల సహాధ్యక్షులు సమావేశం కొనసాగించే నిబంధన ప్రకారం అంతిమనివేదిక, ప్రాయాన్ని త్రోసిపుచ్చుతూ సహాధ్యక్షుల సమావేశం కమిషన్లకు ఏవిధంగాను అటంకం కాదని పైగా కమిషనుకు మరింత ప్రోత్సాహాన్నిస్తుందనిచెప్పారు

వర్తమానదేశాల తరపున పెనుజులా ప్రతినిధి మాట్లాడుతూ కమిషన్‌లు తమ ఎదిని పంపి వారాలపాటు ప్రాంతంలో గడపవలసి వుంటుంది.

వర్తమానదేశాల, పారిశ్రామిక దేశాల ప్రతినిధులు విస్తారంగా సాగిన సంప్రదింపులు సమావేశాల వలిగా తుది ప్రకటన రూపొందించబడింది. నిర్దిష్టమయిన అనేక సూత్రాలు రూపొందించుకుంటున్నారు జనవరి 6 న సమావేశం కావాలని వర్తమాన దేశాలు చేసిన ప్రతిపాదన విషయం తుది ప్రకటనలో ఎత్తాపించలేదు. అయితే సహాధ్యక్షులు జనవరి 26 న సమావేశమయ్యేలా గా కమిషన్‌లు సమావేశమవుతాయని తెలిస్తున్నారు.

వర్తమానదేశాల ఐక్యతను కాపాడటంలో కీలక పాత్ర వహించిన భారత విదేశాంతర్మంత్రి శ్రీ వై. బి. చవాన్ మాట్లాడుతూ ఎటువంటి జాప్యం లేకుండా సంప్రదింపులు ప్రారంభించాలనే నిర్ణయం మంచి దర్శి అని వ్యాఖ్యానించారు

అయితే కమిషన్‌లు సమావేశం కావడానికి ముందే అదేశపూర్వకాంశాలపై స్వేచ్ఛగా చర్చలు కొనసాగించవచ్చునా అనే అంశం కొంత అసంతృప్తిగా వున్నది

అక్టోబర్ ప్రకటనలో అమోదించిన అదేశ సూత్రాలను మార్చాలని ఎవరూ ప్రయత్నించలేదు ప్రతిపక్ష ప్రతిపాదనగా వాటిని విస్తరించి చేయవచ్చునని, సవరించి చేయవచ్చునని యితర ప్రతినిధులు అన్నారు.

తీవ్రంగా ఆర్థిక యిబ్బందులు ఎదుర్కొంటున్న దేశాలపట్ల అత్యధిక ప్రాధాన్యత నిచ్చి చూడాలని భారత-పాకిస్తాన్‌లు కోరాయి.

ప్రధాని ఎన్నిక కేసు పునఃపరిశీలనకు సుప్రీంకోర్టు తిరస్కృతి

రాజ్‌నారాయణ్ పిటిషన్ త్రోసివేత

న్యూఢిల్లీ డిసెంబర్ 19

ప్రధాన మంత్రి ఎన్నికల కేసు తీర్పును తిరిగి విచారించాలనే శ్రీ రాజ్‌నారాయన్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది.

ఎన్నికల కేసు తీర్పులో న్యాయమూర్తి శ్రీ యం. హెచ్. బేగ్ చేసిన వ్యాఖ్యలను తొలగించాలనిమాత్రం శ్రీ రాజ్‌నారాయన్ పెట్టుకున్న అభ్యర్థనను సుప్రీంకోర్టు త్రోసిపుచ్చింది

తీర్పుపై కొన్ని సవరణలను కోరడంతో కొన్ని భాగాలను ప్రత్యేకించి న్యాయమూర్తి యం. హెచ్. బేగ్ తీర్పులో భాగాలను తొలగించాలని శ్రీ రాజ్‌నారాయణ్ తరపు దరఖాస్తులో కోరారు తుంచిలో బదులుగా న్యాయమూర్తులు విడి విడిగా తమ తీర్పులు చేసినప్పటికి అందరు శ్రీమతి గాంధి ఎన్నికను ధృవీకరించారు.

దరఖాస్తుపై న్యాయమూర్తి శ్రీ బేగ్ ప్రత్యేక ఉత్తర్వు వున్నందున యీ కేసులో తీర్పును సమీక్షించ వలసిన అధికారాలు తగిన సంతలేదని కోర్టు ఉత్తర్వులు ప్రకటించిన ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎయన్. రే అన్నారు.

న్యాయమూర్తి శ్రీ బేగ్ విడిగా 11 పేజీల ఉత్తర్వును జారీచేస్తూ తన తీర్పులో ఒక నిర్దిష్ట పద్ధతిని అనుసరించారనితెలియజేశారు. అందుకు సంబంధించిన పద్ధతి, ఏవరాలను శ్రీ బేగ్ తన ఉత్తర్వులో వివరించారు.

"నాను కొన్ని వ్యాఖ్యలను చేశానని, ప్రధానమంత్రి ఎన్నికల కేసులో కొన్ని సమస్యలపై ప్రత్యేక దోరణి తీసుకున్నానని, వాదనలు చెప్పేందుకు తగిన అవకాశాన్ని యివ్వలేదని" శ్రీ రాజనారాయణ్ న్యాయవాది శ్రీ శాంతిభూషణ్ ఎదాన అరోపణలు శ్రీబేగ్ వివరంగా తమ ఉత్తర్వులో సమాధానమిచ్చారు.

"మా తీర్పులో ఒక ప్రత్యేకసిద్ధాంతానికి వచ్చేందుకు ఎటువంటి తర్కాన్ని ఉపయోగించాను. అనే ఎటువంటి మార్గాన్ని అనుసరించాను అనే విషయాన్ని పట్టం ప్రకారం న్యాయవాదికి తెలియజేయాలని నేను అనుకోరడం లేదు"

ప్రస్తుతం మా ముందువున్న దరఖాస్తును బట్టిచూస్తే ఎన్నికల పిటిషన్‌దారుకు అతని న్యాయవాదికి ఎన్నికల పిటిషన్ తీర్పు లేక ఐదుగురు న్యాయమూర్తులు ఏకగ్రీవంగా ఇచ్చిన అభిప్రాయం అంతోళన కలిగించటం లేదని. అయితే అయిన కేసుకు సంబంధించి నేను కొన్ని నిర్దిష్ట అంశాలను పెర్కొనడంవల్లనే అందోళన చెందుతున్నారని భావించవలసి వుంటుంది.

ఇది రాజకీయ ఎత్తుగడలో భాగమైతే కోర్టులు రాజకీయ ఎత్తుగడలకు లేక ప్రచారానికి ఉద్దేశించ బడలేదని అందరు గుర్తించటం అవసరం. ఈ ప్రత్యేకమైన కేసులో న్యాయం జరుగక పోవిరోధించేందుకు కొంత మంది వ్యక్తులు ఎటువంటి ఎత్తుగడను ఉపయోగిస్తారో తెలిసిన వారికి, యీ ఎత్తుగడలను కోర్టు ఎవరికంగా ఎదుర్కొన్నదీ తెలిసి వుంటుంది ఈ విషయంలో వారికి పూర్తి అవగాహనాన్ని యివ్వడం జరిగింది. ఈ అప్రతిష్ఠకర కేసుకు సంబంధించి యింతటితో నేనేమి చెప్పదలుచుకోలేదు.

ఎన్నికల పిటిషనర్లకు సంబంధించిన రెండు అప్పీలులపై న్యాయవాది వాదనలు ఉన్నతస్థాయి ఇప్పుడు ప్రస్తుతంవున్న దరఖాస్తు సంబంధం అప్పీలులను లేక దుష్టతలంపులను తాను ప్రస్తావించలేదని చెప్పటం ఆశ్చర్యకరంగా వున్నది. ఈ ఎన్నికల కేసులో వార్లమెంట్, ఈ దేశంయొక్క ప్రధానమంత్రి అధికారాన్ని దుర్వినియోగం చేయడానికి సంబంధించిన అరోపణలు ఖచ్చితంగా వున్నాయి.

తాను లేవనెత్తిన అంశాలకి ఒక ప్రత్యేకమైన లేదా తగినిదంకకపోయినప్పటికి అందరకు అవసరమైన అన్ని అరోపణలు చేశారు అటువంటి అంశంపై తీవ్రంగా వాదించాలని తాను అనుకోలేదని న్యాయవాది చెప్పినట్లయితే కోర్టు రికార్డుల్ని వ్యర్థ చేసేందుకు అటువంటి వాదనలు చేయటంలో న్యాయవాది ఉద్దేశమేమిటో నేను అర్థం చేసుకోలేకపోతున్నాను అని శ్రీ బేగ్ పేర్కొన్నారు.

గోదావరి జలాల వినియోగంపై 5 రాష్ట్రాల మధ్య ఒప్పందం

న్యూఢిల్లీ డిసెంబరు 19

గోదావరి నదీజలాల వినియోగానికి సంబంధించిన అన్ని అవరిష్కృత అంశాలపై నేడిక్కడి అయిదు రాష్ట్రాల మధ్య అంగీకారం జరిగింది

ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, మధ్యప్రదేశ్, ఒరిస్సాల ముఖ్యమంత్రులు ఒప్పంద పత్రంపై సంతకాలు చేశారు

కేంద్ర వ్యవసాయ, ఇరిగేషన్ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ సమక్షంలో ఏగలంతా సుదీర్ఘ చర్చలు జరిగిన అనంతరం అంగీకారానికి వచ్చారు

అనంతరం శ్రీ జగ్‌జీవన్‌రామ్‌తో సహా అయిదు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పత్రికా సమావేశం ఏర్పాటుచేసి ఒప్పందం విషయాలు వెల్లడించారు

చారిత్రాత్మక ఒప్పందం

కేంద్ర మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ అయిదు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పత్రికా సమావేశం ఏర్పాటుచేసి ఒప్పందం విషయాలు వెల్లడించారు

చారిత్రాత్మక ఒప్పందం

కేంద్ర మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ మాట్లాడుతూ ఈ ఒప్పందాన్ని చారిత్రాత్మక ఒప్పందంగా అభివర్ణించారు

పదిహేనేళ్లుగా అవరిష్కృతంగా వున్న గోదావరి జలాల వినియోగ సమస్య పరిష్కృతి పట్ల హర్షం వ్యక్త చేస్తూ దీనికి సూతనసంవత్సరం కానుకగా అభివర్ణించారు

ఒప్పందం జరగ్గానే ఈ విషయం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి తెలిపారు.

గోదావరి నది ద్వారా లభ్యమయ్యే 3000 టిఎంసి పనపుబడుగుల నీటికి గాను 2300 టిఎంసి పనపు బడుగుల నీటి వినియోగంపై ప్రస్తుతం ఒప్పందం జరిగింది ఒప్పంది ఎత్తాన్ని టిబ్యునల్ ముందుంచుతారు.

ఒప్పందంపై సంతకాలు చేసిన అనంతరం శ్రీ జగ్‌జీవన్‌రామ్ అయిదు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మిఠాయి పంచారు

రాష్ట్ర షాప్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ మహాసభ

హైదరాబాద్, డిసెంబరు 14

ఆంధ్రప్రదేశ్ అల్ షాప్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ 19 వ వార్షిక మహాసభ ఈ నెల 21 న హైదరాబాద్ సుల్తాన్ బజారులోని గాంధీ జ్ఞాన్ మందిరంలో జరుగుతుంది

మహాసభను కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె వి. రఘుమారెడ్డి ప్రారంభిస్తారు. మహాసభకు రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ అంజయ్య అధ్యక్షత వహిస్తారు

మహాసభలో శ్రీయుతులు రాజమహేంద్రగౌడ్, యస్. రామచంద్రారెడ్డి, నాగం కృష్ణారావు, ఎస్. లక్ష్మీనారాయణ, కె ఎల్. మహేంద్ర టి హయగ్రీవాచారి, యస్. వి గిరి, ప్రసంగిస్తారు.

వాణిజ్య పంటల పన్నుల రద్దుకై విజ్ఞప్తి

అదిలాబాద్, డిసెంబరు 19

వాణిజ్య పంట పన్నును రద్దుచేసి, ప్రభుత్వ రుణాల వసూలును నిలుపుచేయాలని అదిలాబాద్ జిల్లా కలెక్టరుకు వివిధ గ్రామాల రైతులు విజ్ఞప్తిచేశారు.

ఇటీవల కరీంజీ సుండి గొమ్మాత్ర, వాకూరు దాన్నురు, గొనా, కరెట్టాడా, బెల్లారి రాంపూర్ గుంజల, బిరపూరు, నవ్వాని, గొల్లి మాట్ తదితర గ్రామాల రైతులు యీ మెమొరాండం సమర్పించారు

బొంబాయి న్యాయవాదుల సమావేశంపై నిషేధం రద్దు

హైకోర్టు తీర్పు

బొంబాయి డిసెంబరు 18

గత అక్టోబరు 18 న బొంబాయి న్యాయవాదులు "వారపత్ర హక్కులు - చట్టం" అనే అంశంపై చర్చించుటకు ఏర్పాటు చేసుకొన్న సమావేశాన్ని గ్రేటర్ బొంబాయి పోలీస్ కమిషనరు నిషేధించడాన్ని బొంబాయి హైకోర్టు కొట్టి వేసింది

న్యాయమూర్తులు శ్రీ ఆర్. యం కాంతవాలా, శ్రీ వి డి. తుల్జాపూర్కర్ విడివిడిగా ఇచ్చిన తీర్పులో పై ఉత్తర్వును కొట్టివేశారు

పబుగురు లేక అంతకన్నా ఎక్కువ మంది పాసింగ్‌కు విళ్ళడం లేక ప్రార్థనలు మసీదులకు వెళ్ళడం లేక కళాశాలలో లెక్చర్లకు వెళ్ళడం నిషేధించితే సంభవించే పరిణామాలు, పరిణామాలు ఎలాంటివో ఆలోచించలేదని న్యాయమూర్తి శ్రీ తుల్జాపూర్కర్ పేర్కొన్నారు

శాంతి భద్రతల నిర్వహణకు ఇల్లాంటి సమావేశాన్ని నిషేధించడంలో సంతృప్తి కరమైన నిర్ణయానికి రాలేనందున పోలీస్ కమిషనర్ ఉత్తర్వు ఆర్డర్ చేసినట్లు కోర్టు అభిప్రాయపడింది

బొంబాయి న్యాయవాది శ్రీ ఎస్. వి నాదీవాజీ మరికొందరు ఈ సమావేశం ఏర్పాటుకు పోలీస్ కమిషనర్‌ను అనుమతి కోరగా నిరాకరించడం జరిగింది

ప్రతివాదులు పిటిషనర్లకు ఇరువురు క్రింద రు. 3 వేలు చెల్లించాలని కూడా కోర్టు తీర్పు చెప్పింది

ఇబారురికి అక్టోబరు విప్లవ అవార్డు

మాస్కో, డిసెంబరు 18

"లాపాషనారా" గా ప్రఖ్యాతిగాంచిన స్పానిష్ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షురాలు శ్రీమతి డోలొరెస్ ఇబారురికి అక్టోబరు విప్లవ అవార్డును ఇటీవలజరుపుకోరించారు, మాస్కోలో శాస్త్రజ్ఞుల భవనంలో జరిగిన ఉత్సవంలో సోవియట్ కమ్యూనిస్టుపార్టి కేంద్ర కమిటీపోలిట్ బ్యూరో అల్టర్ నేటివ్ మెంబరు, కేంద్రకమిటి కార్యదర్శి బోరిస్ పొనమరోవ్ అవార్డును బహూకరించారు. సమావేశానికి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్వీద్ పెల్షే అధ్యక్షత వహించారు. అనేక దేశాల కమ్యూనిస్టు, వర్కర్స్ పార్టీల నాయకులు పదేక సందేశాలు పంపారు

పానిజాకి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, శాంతి, సోషలిజాల కోసం స్పానిష్ ప్రజలు జరిపిన పోరాటంలోను డొలొరెస్ ఇబారురీ నిర్వహించిన వీరోచిత పాత్రను గురించి పొనమరోవ్ వివరించారు.

స్పెయిన్ గడ్డపై అభివృద్ధినిరోధక శక్తులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో స్పెయిన్, సోవియట్ దేశాల ప్రజల మధ్య ఏర్పడిన స్నేహ సంబంధాలు రెండవ ప్రపంచ యుద్ధం సందర్భంగా మారిన సంపటిని మన్నియాయని అన్నారు. సోవియట్, స్పానిష్ ప్రజల స్నేహం రెండు దేశాల ప్రజల రక్తంతో పెనవేసుకొని పోయిందని అన్నారు

స్పెయిన్‌లో దమనకాండకు స్వస్తి చెప్పాలని, రాజకీయ ఖైదీలందరికి క్షమాదానం ప్రకటించాలని, విదేశాలలోవున్న స్పెయిన్ రాజకీయ నాయకులను స్వదేశానికి వచ్చేందుకు అనుమతియివ్వాలని సమగదంలోని అన్ని దేశాలని ప్రత్యేకమంగా సోవియట్ యూనియన్‌లోని ప్రజాతంత్ర శక్తులు నిస్తుతం దిమాండు చేస్తున్నాయని అన్నారు. సోవియట్ ప్రజలు సర్వదా స్పానిష్ ప్రజల అందన నిలబడుతూంటారని అయన హామీ యిచ్చారు.

డోలొరెస్ ఇబారురీ మాట్లాడుతూ అక్టోబరు విప్లవ అవార్డు తనకు అందజేసినట్లుగా కాక మొత్తం మా ప్రజలందరికి యిచ్చినట్లుగా భావిస్తున్నానని అన్నారు.

స్పెయిన్‌లో ప్రజాస్వామ్యం విజయం సాధించగలదన్న స్పానిష్ కమ్యూనిస్టుల విశ్వాసాన్ని, స్థిర సంకల్పాన్ని 'లాపాషనారా' వ్యక్తం చేశారు.

గోవా ముఖ్యమంత్రి సోదరునికిగాయాలు

ప్రమాదవశాత్తు పిస్టల్ పేలినందున

పనాజి డిసెంబరు 19

ప్రమాదవశాత్తు పిస్టల్ పేలి గాయపడిన శ్రీ సద్దాన్ బండోస్కరుకు గోవా మెడికల్ కాలేజి హాస్పటల్‌లో అత్యవసరంగా ఆపరేషన్ చేయబడింది అయిన పరిస్థితి మెరుగ్గా వుందని హాస్పటల్ అధికారులు తెలిపారు.

శ్రీ సద్దాన్ బండోస్కరు గోవా ముఖ్యమంత్రి శ్రీ శశికళ కాకోడ్కర్‌కు ఏకైక సోదరుడు.

ఆయన నివాస గృహంలో ఎడిక గదిలో ప్రమాదవశాత్తు పిస్టల్ పేలి కాల్పులు గాయం తగిలిందని పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ యం. వి కౌశల్ తెలిపారు.

నిరుటి కంటే 7.3 లక్షల టన్నుల క్రూడ్ అదనపు ఉత్పత్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 18

దేశంలో క్రూడాయిల్ ఉత్పత్తి రెట్టు పెరుగుతూనే వున్నది ఇప్పటి వరకు గత సంవత్సరంకంటే 7.32 లక్షల టన్నుల క్రూడాయిల్ అదనంగా ఉత్పత్తి చేయబడింది

ఈ సంవత్సరం జనవరి నుండి నవంబరు వరకు దేశంలో 75.5 లక్షల టన్నుల క్రూడాయిల్ ఉత్పత్తి చేయబడింది గత సంవత్సరం ఇదేకాలంలో 68 లక్షలటన్నుల క్రూడాయిల్ ఉత్పత్తి చేయబడింది నేడిక్కడ అధికార ప్రకటనలో తెలియచేయబడింది

గత సంవత్సరం మార్చి ఇండియా రిఫైనరీస్, అస్సాం ఆయిల్ కంపెనీలు కలిపి మొత్తం 75 లక్షల టన్నుల ఆయిల్‌ను ఉత్పత్తి చేశాయి

ఈ సంవత్సరం మార్చి ఖనిజతైలాల కమిషన్ క్రూడాయిల్ ఉత్పత్తిదాగా పెంపు చేసింది గత సంవత్సరం మొదటి 11 మాసాలలో మార్చి ఖనిజతైలాల కమిషన్ 80 లక్షల టన్నుల క్రూడాయిల్‌ను ఉత్పత్తి చేయగా ఈ సంవత్సరం మొదటి 11 మాసాలలో 47 లక్షల టన్నుల క్రూడాయిల్‌ను ఉత్పత్తి చేసింది

ఇదే కాలంలో సంయుక్త రంగంలో గల ఆయిల్ ఇండియా లిమిటెడ్ క్రూడాయిల్ ఉత్పత్తిలో స్వల్ప పెరుగుదలను మాత్రమే సాధించింది గత సంవత్సరం మొదటి 11 మాసాలలో ఆయిల్ ఇండియా 18.1 లక్షల టన్నుల క్రూడాయిల్‌ను ఉత్పత్తి చేయగా ఈ సంవత్సరం 28.24 లక్షల టన్నుల క్రూడాయిల్‌ను ఉత్పత్తి చేసింది గత సంవత్సరం అస్సాం ఆయిల్ కంపెనీ 60 వేల టన్నుల క్రూడ్‌ను ఉత్పత్తిచేయగా ఈ సంవత్సరం 62 వేల టన్నుల క్రూడాయిల్‌ను ఉత్పత్తి చేసింది

ధాన్య సేకరణకు గిరిజన కార్పొరేషన్ నియామకం

హైదరాబాద్, డిసెంబరు 19

ప్రభుత్వ ధాన్యసేకరణకు ఏజెంటుగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సహకార కార్పొరేషన్‌ను కూడా నియమిస్తూ రాష్ట్ర గవర్నర్ ఉత్తర్వు చేశారు,

ఇదీలోకం

ఏం చేస్తావ్? పండక్కి పదిచీరలు కొంటానంటే నువ్వు సమ్మవు

గుజరాత్ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఆధిక్యత

అహమ్మదాబాద్, డిసెంబర్ 19

గుజరాత్ పంచాయతీ ఎన్నికలలో జనతా సంఘటనపై కాంగ్రెస్ ఆధిక్యతను సంపాదించింది కాంగ్రెస్ పార్టి ఇప్పటికి 6 జిల్లా పంచాయతీలను 18 తాలూకా పంచాయతీలను కైవసం చేసుకోగా జనతా సంఘటన 2 జిల్లా పంచాయతీలను, 14 తాలూకా పంచాయతీలో మాత్రమే విజయాన్ని సాధించింది

ఓట్ల లెక్కింపు నేడు రెండవరోజు కొనసాగుతున్నది

ఇంతవరకు వెలువడిన ఫలితాలు ప్రకటించబడిన 2078 తాలూకా పంచాయతీ సీట్లలో 1084 సీట్లను, 297 జిల్లా పంచాయతీ సీట్లలో 197 సీట్లను కాంగ్రెస్ హస్తగతం చేసుకుంది జనతా సంఘటనకు 104 జిల్లా పంచాయతీ సీట్లు 670 తాలూకా పంచాయతీ సీట్లు మాత్రమే వచ్చాయి

కిసాన్ మజ్దూర్ లోక్ పక్ష అభ్యర్థులతో సహా ఇండిపెండెంటు అభ్యర్థులు 30 జిల్లా పంచాయతీ సీట్లలోనూ, 324 తాలూకా పంచాయతీ సీట్లలోను విజయం సాధించారు

ఇ కాంగ్రెస్ ప్రకటించవలసి వున్న 9 జిల్లా పంచాయతీలలో ఏడి జిల్లాలో అనేక తాలూకా పంచాయతీలలోనూ కాంగ్రెస్ అధిక్యతతో వున్నది దేగ్‌సన్, సబర్కాంత జిల్లా పంచాయతీలలో జనతా సంఘటన అధిక్యతలో వున్నది.

రాష్ట్ర గవర్నరు ఉత్తర్వు

రద్దయిన గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాల ఎన్నికల విషయమై

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, డిసెంబరు 19

రద్దయిన గ్రామ పంచాయతీలలో సర్పంచులు. ఉప సర్పంచ్, లేదా వార్డు మెంబర్ స్థానాలకు 1976 జూన్ 30 కంటే ఎన్నికలు జరుపవలసి రాష్ట్ర గవర్నరు వుత్తర్వు చేశారు

ఒక గ్రామ పంచాయతీ రద్దయితే, పంచాయతీ పదవీకాలం కొంత గడువుగా అ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. అయితే ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో అలా ఎన్నికలు జరపడం గ్రామసీమలలో సామాజిక భద్రతకు భంగం చేయడం, ఎక్కువ ఖర్చు అదిపడ్డ కార్యక్రమాల నుండి ప్రక్కదారి పట్టించడం అవుతుందని ప్రభుత్వం భావిస్తున్నది

జనవరి 2 న ప్రధాని హైదరాబాద్ రాక

హైదరాబాదు, డిసెంబరు 19

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జనవరి 2 వ తేద

విశాలాంధ్ర

1975 డిసెంబరు 20 శనివారం

భారత్ పట్ల అమెరికా పత్రికల విద్వేషం

భారత ఉపఖండంలో వుత్పన్నమైన అనేక సమస్యలకు సంబంధించి మన దేశం అనుసరిస్తున్న స్వతంత్ర వైఖరిపట్ల అమెరికాలోని సామ్రాజ్యవాదవర్గాలు, వారి ప్రచార సాధనాలైన బడాపెట్టుబడిదారీ పత్రికలు ఎప్పటికీ సానుభూతి, సదవగాహన ప్రదర్శించలేదు కాశ్మీర్ విషయంలో, గోవా విముక్తి సందర్భంలో, బంగ్లాదేశ్ విమోచన సమరంలో పచ్చి అబద్ధాలతో, అభాండాలతో అమెరికన్ గుత్తపత్రికలు తీవ్రస్థాయిన భారత వ్యతిరేక ప్రచారాన్ని సాగించాయి. భారత -వార్ సంబంధాలలో ఉద్రిక్తతలను పెంచి పరిస్థితులను మరింత విషమింపచేసేందుకు ఈ పత్రికలు వీలైన పద్ధతులన్నీ అనుసరించాయి

ఫాసిస్టు, అభివృద్ధి నిరోధకశక్తుల కుట్రలను సమ్మిళితం చేసేందుకు యిటీవలి కాలంలో అత్యావసర పరిస్థితి ప్రకటనతో సహా భారత ప్రభుత్వం తీసుకున్న రాజ్యాంగ విహితమైన వివిధ చర్యలను దుర్బుద్ధితో వక్రీకరిస్తూ దుష్ప్రచారం చేశాయి ఈ ఏడాది ఆగస్టులో బంగ్లాదేశ్ లో జరిగిన దారుణ పరిణామాల దరిమిలా ఏర్పడిన పరిస్థితులను భారత్-బంగ్లా సంబంధాలను చెడగొట్టేందుకు వినియోగించుకోడానికి వివిధ రూపాల్లో, ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇందులో భాగంగానే బంగ్లా అంతరంగిక వ్యవహారాల్లో భారత్ జోక్యంచేసుకోనున్నట్లు అపోహలు సృష్టించే కట్టుకథలను ప్రచారంచేస్తున్నాయి.

బంగ్లా సరిహద్దుల్లో భారతసైనికులు ప్రత్యక్షంగా జోక్యం చేసుకొంటున్నట్లు కొంతకాలం క్రితం అమెరికా పత్రికలు కొన్ని ప్రచురించిన అబద్ధాలను చివరికి వారివి దేశాంగశాఖ ప్రతినిధికూడా ఖండించారు. అయినా ఈ దురుద్దేశంతో కూడిన ప్రయత్నాలు ఆగిపోలేదు తాజాగా భారత్ సైనికులు (ఈసారి "ప్రచ్ఛన్న వేషంతో" అంటూ ఒక విశేషణం తగిలించి) బంగ్లా సరిహద్దు జిల్లాల్లో ప్రవేశించారని, పైగా భారత్ జోక్యానికి ప్రాతిపదికను సిద్ధం చేసేందుకు మైమెన్‌సింగ్ జిల్లాలో మత విద్వేషాలను రెచ్చగొట్టడం జరుగుతున్నదని 'వాషింగ్టన్ పోస్టు' పత్రిక ప్రచురించిన వార్త భారత్‌పై జరిగే విద్వేష ప్రచారానికి పరాకాష్ఠ.

ఇటీవలి పరిణామాల దృష్ట్యా పరస్పరం సదవగాహన, సహకారాలను పెంపొందించే లక్ష్యంతో కొద్దిరోజుల క్రితమే భారత్ - బంగ్లాల మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరిగాయి. సరిహద్దు భద్రతా దళాలకు చెందిన ఉభయ దేశాల ఉన్నతాధికారుల సమావేశమయ్యారు. వీటివల్ల కలుగనున్న సద్భావాన్ని విచ్ఛిన్నంచేసి అనుమానాలు, అపోహలు కొనసాగేట్లు తంపులు పెట్టడానికి సామ్రాజ్యవాదశక్తులు చేస్తున్న కుట్రలకు వత్తాసుగానే అమెరికన్ పత్రికల తాజా ప్రచారాన్ని వైఖరిని పరిగణించాలి

అత్యవసరపరిస్థితి విధించిన తర్వాత భారత్ పరిణామాలను వక్రీకరిస్తూ వార్తలు పంపినందుకు ఢిల్లీనుండి బహిష్కారింపబడ్డ 'వాషింగ్టన్ పోస్టు' విలేకరి ప్రస్తుతం ఢాకాలో వుంటూ కొనసాగిస్తున్న దుష్ప్రచారమిది. ఉభయదేశాల ప్రయోజనాల దృష్ట్యా యిలాంటి భారత్ వ్యతిరేక ప్రచారాన్ని నిరోధించడం బంగ్లా ప్రభుత్వ కర్తవ్యం.

1925 భారతకమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాలు 1975

లక్ష రూపాయల నిధి వసూలుకు, పార్టీ సభ్యత్వం 10 వేలకు పెంచేందుకు నల్గొండజిల్లాసమితి నిర్ణయం

నల్గొండ డిసెంబరు 19

నల్గొండజిల్లాలో లక్ష రూపాయలు పార్టీ నిధి వసూలు చేయాలని, పార్టీ సభ్యత్వాన్ని 10 వేలకు పెంచి చేయాలని, 100 గ్రామాలు పార్టీశాఖలను విస్తరించవలసిందని జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం విజ్ఞప్తి చేయాలని నిర్ణయించింది.

ఈనెల 13 వ తేదీన జరిగిన కార్యవర్గ సమావేశానికి శ్రీ ఏ చిన్నారెడ్డి అధ్యక్షత వహించారు.

పార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా 35 నైపై 35 యాత్రదళాలద్వారా 200 గ్రామాలలో ఏర్పాటైంది పార్టీ పోరాట చరిత్రను వివరించి 20 అంశాల అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలలో ప్రచారం చేయాలని నిర్ణయించింది

ప్రతి తాలూకాలో కనీసం ఒక పెద్ద బహిరంగ సభను నిర్వహించాలని, దువన్నపేలో ఈనెల 25 న పెద్ద బహిరంగసభను నిర్వహించి శ్రీయుతులు రామనారాయణరెడ్డి అరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి అరుట్ల రామచంద్రారెడ్డి కి రామచంద్రాండ్రి, ఏర్పాటు భిక్షం, శ్రీమతి అరుట్ల కమలాదేవిని సన్మానించాలనికార్యవర్గం నిర్ణయించింది తుమ్మగిరి బహిరంగసభలో భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గసభ్యులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా పాల్గొంటారు

దేవరకొండలో 24 న మోత్కూరులో 23 న, నూతనకల్లో 2 న, హుజూర్ నగర్‌లో 20 న మిర్యాలగూడెంలో 21 న నారాయణ పురంలో 26 న, నల్గొండలో 26 న బహిరంగసభలు జరపాలని నిర్ణయించింది

పార్టీ పత్రికలైన విశాలాంధ్రకు 135, కొత్తగాబుకు 220 కమ్యూనిజంకు 215 న్యూఏజ్‌కు 74 కూలిదండుకు 40 రైతు లోకంకు 360 చందాలను అదనంగా చేర్పించాలని నిర్ణయించింది.

స్వర్ణోత్సవాల సందర్భంగా పార్టీ శాఖలన్నీ అన్ని గ్రామాలు, ఎర్రజెండాలతో అలంకరించి పూలదండలు వేయాలని, పార్టీ కార్యాలయాలున్న చోట కార్యాలయాలపైన లేనిచోట ఒక చెట్టుపైనా ఎర్రజెండాను ప్రతిష్ఠించి పార్టీ సంకేతాన్ని అందించాలని నిర్ణయించింది

ప్రజాసంఘాల సభ్యత్వాన్ని పెంపు చేయాలని, వ్యవసాయ కార్మికులు, కౌలీలు, మరియు రైతుల సమస్యలను వివరించి పేద రైతుల వ్యవసాయ కార్మికుల ఉద్యమాలను ఎత్తివేయాలని నిర్ణయం తీసుకుంది

పార్టీ స్వర్ణోత్సవాలను పెద్దయెత్తున నిర్వహించి ఉత్సవాలను విజయవంతం చేయవలసిందిగా అన్ని ప్రజాసంఘాల పార్టీ కార్యకర్తలకు, సభ్యులకు, నాయకులకు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది

మహబూబ్‌నగర్ జిల్లా కమ్యూనిస్టుసమితి సన్నాహాలు

మహబూబ్‌నగర్ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం యీ నెల 14 న నాగర్ కర్నూల్‌లో సమావేశమై పార్టీ స్వర్ణోత్సవాలను జరుపుటకు కార్యక్రమాన్ని రూపొందించింది

జిల్లా తాలూకా స్థాయి నాయకులపై కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ 2000 సభ్యత్వం, 100 శాఖలు పూర్తిచేయాలని 200 కొత్తబుక్ 101 విశాలాంధ్ర, 25 న్యూఏజ్ పత్రికలు చందాలు చేర్పించాలని నిర్ణయించింది 28 వ తేదీన వనపర్తిలో పెద్ద పూరేగింపు, బహిరంగసభ జరపాలని అ బహిరంగసభలో జిల్లా పార్టీ నిర్మాతలు శ్రీ కె లక్ష్మణాచారి శ్రీ సుంకపం వెంకటయ్య రెడ్డింలను సన్మానించాలని కూడా నిర్ణయించింది.

మెట్‌పల్లి తాలూకాలో 26 న స్వర్ణోత్సవాలు

26 వ తేదీ కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి తాలూకాలో పార్టీ శాఖలున్న అన్ని గ్రామాలలో పతాక ఆవిష్కరణలు, జెండాగీతాలు బహిరంగసభలు జరపాలని తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం నిర్ణయించి కార్యక్రమం తీసుకున్నది

21 శాఖలలో 605 పార్టీ సభ్యత్వం 200 రైతు సంఘం, 500 యువజన సమాఖ్య, 1500 మహిళా సమాఖ్య సభ్యత్వం చేర్పించాలని రు 6360 పార్టీ నిధి వసూలు చేయాలని, 120 విశాలాంధ్ర 75 కొత్తబుక్, 40 కమ్యూనిజం, 25 న్యూఏజ్, 10 హయత్ ఎత్తికల చందాలు చేర్పించాలని నిర్ణయించారు

24 న జంగారెడ్డిగూడెంలో ప్రదర్శన

జంగారెడ్డి గూడెంలో ఈనెల 24 న 5 వేల మందితో ప్రదర్శన, బహిరంగసభ జరపాలని ఎర్రయిగూడ కార్యకర్తల సమావేశం కార్యక్రమం తీసుకున్నది

వినుకొండ తాలూకాలో సైకిల్ ర్యాలీ

వినుకొండ డిసెంబరు 18

వినుకొండ తాలూకాలో పార్టీ స్వర్ణోత్సవాలను గురించి ప్రచారం చేసేందుకు 10 సైకిళ్ళతో ఒకబృందం సమీపగ్రామాల నుండి బయలుదేరి వెళ్ళింది

ఈ సైకిల్ర్యాలీ 15 గ్రామాలలో పర్యటన జరిపుతుంది ఈ కార్యక్రమానికి యువజన సమాఖ్య నాయకులు శ్రీయుతులు సంగాల, షేక్‌హాస్సేన్, తాలూకా పార్టీ నాయకులు షేక్ హాన్సేని నాయకత్వం వహించారు

తాలూకాలో పార్టీ సభ్యత్వాన్ని 500 నుండి 800 కు పెంచుచేయాలని, 15 కొత్త శాఖలను ఏర్పాటు చేయాలని తాలూకా కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది.

సన్నాహాలు

మహబూబ్‌నగర్ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం యీ నెల 14 న నాగర్ కర్నూల్‌లో సమావేశమై పార్టీ స్వర్ణోత్సవాలను జరుపుటకు కార్యక్రమాన్ని రూపొందించింది

జిల్లా తాలూకా స్థాయి నాయకులపై కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ 2000 సభ్యత్వం, 100 శాఖలు పూర్తిచేయాలని 200 కొత్తబుక్ 101 విశాలాంధ్ర, 25 న్యూఏజ్ పత్రికలు చందాలు చేర్పించాలని నిర్ణయించింది 28 వ తేదీన వనపర్తిలో పెద్ద పూరేగింపు, బహిరంగసభ జరపాలని అ బహిరంగసభలో జిల్లా పార్టీ నిర్మాతలు శ్రీ కె లక్ష్మణాచారి శ్రీ సుంకపం వెంకటయ్య రెడ్డింలను సన్మానించాలని కూడా నిర్ణయించింది.

కావలిలో 25 న ప్రజాప్రదర్శన

కావలి డిసెంబరు 18

భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాలు సందర్భంగా కావలి పట్టణంలో యీ నెల 25న ప్రజాప్రదర్శన, బహిరంగసభ పెద్దఎత్తున జరిపేందుకు తాలూకా కమ్యూనిస్టు పార్టీ జనవరి 2వ తేదీన సమావేశంలో కార్యక్రమం తీసుకున్నారు

ఈసమావేశం ఈనెల 11 వ తేదీన శ్రీఆర్ సుందరరావు అధ్యక్షతన కావలిలో జరిగింది కమ్యూనిజం ఎత్తిక సంపాదకులు శ్రీ తుమ్మలగంటి నాగేశ్వరరావు పార్టీ చరిత్ర పోరాట రంగంలో దాని సమరశీల స్థానం వివరించారు.

సమావేశానికి ముందు కుమారి వసుంధర బైరాగి పాటలు పాడారు

చీరాలలో 24 న పూరేగింపు

ఈనెల 24 వ తేదీన చీరాలలో పెద్ద పూరేగింపు జరుపుటకు, 20 21 తేదీలలో జరిగే వైఎల్ ర్యాలీలో 20 మంది వాలంటీర్లు చీరాల పట్టణ కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సమావేశం కార్యక్రమం తీసుకున్నది.

కంకిపాడు బాకులో రు. 20 వేలు నిధి

కంకిపాడు బ్రాంచిలో రు 20 వేలు పార్టీ నిధి వసూలు చేయాలని, పార్టీ సభ్యత్వం 500 కు మరో 10 గృహనిర్మాణాలకు నిర్మాణానికి, పార్టీ స్వర్ణోత్సవం పెద్దయెత్తునజరుపుటకు బాపట్ల కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం నిర్ణయించింది

మెయ్యి మహిళాసమాఖ్య సభ్యత్వం, మెయ్యి రైతుసంఘ సభ్యత్వం, మరో 30 విశాలాంధ్ర 20 న్యూఏజ్. 20 కొత్తబుక్ 100 కూలిదండు పత్రికల చందాలు చేర్పించాలని కార్యక్రమం తీసుకొన్నారు.

ఫీమిలి తాలూకా కమ్యూనిస్టుసమితితీర్మానాలు

కరీంనగర్ జిల్లా ఫీమిలి తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం ఈ నెల 12 వ తేదీన శ్రీ కవల పాపారావు అధ్యక్షతన జరిగింది.

తాలూకాలోని ప్రతి శాఖకో డిసెంబరు 20 తేదీన స్వర్ణోత్సవాలు జరపాలని, 1 వ తేదీన చిట్టివలసలో ఎర్రజెండా, బహిరంగసభ జరపాలని 30 సంవత్సరాలుగా పార్టీ సభ్యులుగా వుంటూ తాలూకాలో పార్టీ అభివృద్ధికి కృషి చేసిన శ్రీ గిడుతూరి నర్సింహులును సన్మానించాలని నిర్ణయించారు స్వర్ణోత్సవాలలో పార్టీ సాహిత్యం అమ్మకం, పార్టీ సభ్యత్వం పెంపుదల, విశాలాంధ్ర పత్రిక పెంపుదల, పార్టీనిధి మొదలగు కార్యక్రమాలపై సమావేశంలో నిర్ణయించారు.

పూర్వేరు పట్టణపార్టీ తీర్మానాలు

ఎలిమర్రు దాపరిపల్లి మార్టేరు పట్టణ పార్టీ సభ్యుల సమావేశం శ్రీ రాజ్ అధ్యక్షతన ఈనెల 13 వ తేదీన జరిగింది

సమావేశంలో పార్టీ స్వర్ణోత్సవాల కార్యక్రమం ఘనంగా చేయాలని నిర్ణయించారు

21 వ తేదీన జరిగే బహిరంగసభలో పార్టీ సీనియర్ సభ్యుడైన శ్రీ గుడివెంట్ల వెంకటరెడ్డి నివత్సరించాలని తీర్మానించారు.

యడ్లపాడులో బహిరంగసభ

భారత కమ్యూనిస్టుపార్టీ 50 వ వార్షికోత్సవం సందర్భంగా యడ్లపాడు గ్రామంలో బహిరంగసభ జరిగింది

సభలో కమ్యూనిస్టుపార్టీ శాసనసభ్యులు రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ మందపాటి నాగిరెడ్డి ప్రసంగించారు.

సభకు శ్రీ యం వెంకట్రావు అధ్యక్షత వహించారు.

శ్రీ గాదం నాగయ్య, రైతు సంఘాల వ్యవసాయ కార్మిక సంఘాల ప్రముఖులు తమ వివరించారు.

తాడేపల్లిగూడెం తాలూకా సమితి నిర్ణయాలు

భారత కమ్యూనిస్టుపార్టీ 50 వ వార్షికోత్సవాల సందర్భంగా తాడేపల్లిగూడెం తాలూకాలో ఉన్న గ్రామ పార్టీ శాఖల సమావేశం జరిపాయి

అన్ని గ్రామాలలోను తోరణాలను కట్టాలని, జెండాలు ఎగురవేయాలని, పార్టీ సభ్యత్వం పెంచటానికి, కరపత్రాలు సైకిళ్ళపై ప్రచారానికి నిర్ణయించారు.

తాలూకా పార్టీ నడిపిన ఉద్యమాలను గురించి తెలిపేటందుకు ఒక పుస్తకరూపంలో ముద్రించాలని, పార్టీ పుట్టుక దగ్గర నుండి పార్టీలో ఉండి అనేక త్యాగాలుజేసిన కామ్రేడ్స్‌ను సన్మానించాలని, పార్టీ చేసిన త్యాగాలు, ఉద్యమాలను గురించి వివరించేందుకు గ్రామస్థ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ ఉత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు తాలూకాలోని అన్ని సంఘాల వారు కృషి చేస్తున్నారు.

23 వ తేదీన ప్రదర్శన, బహిరంగసభ జరపాలని, బహిరంగసభకు శ్రీ గిరిప్రసాద్ శ్రీ యం వి యస్ శర్మ, శ్రీ ఎం అప్పారావు శ్రీ ఇందుకూరు సుబ్బరాజును ఆహ్వానించాలని సమావేశంలో నిర్ణయించారు.

కల్యాణదుర్గ తాలూకాలో

పార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా తాలూకాలోని యువజన సమాఖ్య కార్యాలయాలన్నింటి వద్ద యువజన సమాఖ్య ఎత్తికాలను, కమ్యూనిస్టుపార్టీ పతాకాలను ఎగురవేయాలని కల్యాణదుర్గ తాలూకా యువజన సమాఖ్య నిర్ణయించింది 26 వ తేదీన బహిరంగసభ జరపాలని నిర్ణయించారు

పార్టీ నిర్మాతలు

కామ్రేడ్ విమలాదేవి

కామ్రేడ్ విమలాదేవి విమలాదేవి రాష్ట్ర మహిళా ఉద్యమంలోనూ కమ్యూనిస్టుపార్టీలోనూ ప్రముఖపాత్ర వహించిన త్యాగశీలి కార్యోత్సాహం, అకుంఠిత దీక్షతో తలపెట్టిన కర్తవ్యాలు పరిపూర్తిలో విశ్రాంతి ఎరుగని విప్లవ స్వభావ

విద్యార్థిదశనుండీ చురుకుగా రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొంటున్న విమలాదేవి వి వ పూర్తిచేసుకుని 1940 లో కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వంస్వీకరించి పూర్తికాలం పీడిత ప్రజల సేవకు వినియోగించారు భర్త డా॥ తిలక్ సహకారంతో విమలాదేవి ఏలూరులోనూ, పశ్చిమగోదావరి జిల్లాలోనూ అనేక ప్రజాహిత కార్యక్రమాలకు అంకితమైనటువంటి త్యాగమయ కమ్యూనిస్టుదంపతులుగా వారిది

తాలూకాలు కౌన్సిలర్‌గా 1956-59 సంవత్సరాలకాలంలో మునిసిపల్ వైస్ చైర్మన్‌గా ఏలూరు ఎడ్లబండివీధి అభివృద్ధికి పేదప్రజలకు విశేషమైనసేవచేశారు 1962 లో ఏలూరు పార్లమెంటు స్థానానికి కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. అంతకుముందు 1957 లోనూ, తర్వాత 1967 లోనూ కొద్దిపట్ల తేడాతో ఓడిపోయారు. పార్లమెంటు సభ్యులుగనున్న అయిదేండ్ల లోనూ ఆంధ్రప్రదేశ్ సమస్యలపై శక్తితో కేంద్రీకరించి పనిచేశారు. 1966 విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమం సందర్భంగా లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామాచేశారు

1967 మార్చి 2 వ తేదీన గుండెపోటువల్ల అకస్మికంగా మృతి చెందారు. ఆప్పటికి ఆమె ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సభ్యురాలుగానూ ఆంధ్రప్రదేశ్ మహిళాసమాఖ్య ఉపాధ్యక్షురాలుగానూ వున్నారు.

కామ్రేడ్ నర్రా అంజనేయులు

కామ్రేడ్ నర్రా అంజనేయులు ఏలూరు తాలూకా పెదపాడులో మధ్యతరగతి రైతుకుటుంబంలో జన్మించారు విద్యార్థిగా ఉండిగానే కమ్యూనిస్టుపార్టీతో సంబంధం ఏర్పడింది 1940 లో కామ్రేడ్ గరవాటి సత్యనారాయణని పెదపాడులో ఇండ్లు చేసిన కాలంలో నర్రాకు పార్టీతో సంబంధ మేర్పడి రహస్యంగా విలువడిన పార్టీ పత్రిక "స్వతంత్ర భారత్" ను పంచుతూ రాత్రి పాఠశాలలు పెట్టి యువజనులకు రాజకీయ చైతన్యం కలిగిస్తూ వచ్చారు అందరు, గుంటూరు కాలేజీలో కొంతకాలంచదివి అతనికి విజయనగరం కాలేజీలో పట్టభద్రుడైనాడు.

1948 లో ఏలూరు పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీని, ప్రజా రంగాలను నిర్మించారు జూట్, మున్సిపల్, తోళ్ళ కార్మిక సంఘాలు ఈ కాలంలో ఏర్పడ్డాయి నిర్మాణ రూపం తీసికొన్నవి

1948 లో జిల్లా కమిటీ సెక్రటేరియట్ సభ్యులైనారు నాటినుండి జిల్లా పుద్యమాలల్లో ప్రముఖ పాత్ర నిర్వహించారు 1948 లో ప్రారంభమైన నిర్బంధ చిదానంవల్ల రహస్య జీవితం గడుపుతూ కమ్యూనిస్టు కార్యకలాపాల్లో పాల్గొంటూ వుండగా అయన్ని రాజమండ్రిలో పట్టుకొని 1950 లో కాల్చి చంపారు మరణించే నాటికి కామ్రేడ్ నర్రాకు 26 సంవత్సరాల వయస్సు మాత్రమే

కామ్రేడ్ నాగులపల్లి కోటేశ్వరరావు

ఆంధ్ర కమ్యూనిస్టు ఉద్యమంలో ఎంతో ముఖ్య పాత్ర వహించిన ప్రజాశక్తి వారపత్రిక, దినపత్రికల మేనేజరుగా పని చేసిన నాగులపల్లి కోటేశ్వరరావు కృష్ణా జిల్లా ముదునూరులో మధ్య తరగతి రైతు కుటుంబంలో పుట్టారు. 1938 లో యువజన సంఘ కార్యకలాపాల్లో పాల్గొనసాగించారు. కోటేశ్వరరావు కాటూరులో కొన్నాళ్ళు యువజన సంఘ కార్యక్రమం చేపట్టి తర్వాత ప్రజాశక్తి ప్రెస్‌లో మేనేజరుగా చేరారు. ఎంతో సమర్థతతో ఆ పని నిర్వహించారు

1948 ఏప్రియల్‌లో ప్రజాశక్తి ప్రెస్‌ను ప్రభుత్వం సీలుచేశాక రాష్ట్ర నాయకత్వం తరపున రాష్ట్ర కమిటీ ముఖ్య బాధ్యతలన్నీ తీసుకొని ఎన్నో క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతలను నిర్వహించారు 1950 మే నెలలో కామ్రేడ్ కోటేశ్వరరావును పశ్చిమ గోదావరి జిల్లా ప్రముఖుడు నర్రా అంజనేయులుతోపాటు తూర్పు గోదావరిజిల్లా కాకినాడ కోటేశ్వరం వద్ద పోలీసులు నిర్బంధించారు కాల్చేశారు.

గాంధీ హత్య కేసు విచారణ వాయిదా

పూనా డిసెంబరు 18

జి పి. కేత్కర్ దాఖలు చేసిన రిట్ పిటిషన్, రివ్యూ పిటిషన్, అప్లికేషన్‌లకు సంబంధించిన డాక్యుమెంటులను కోర్టుకుసమర్పించవలసిందిగా కోరుతూ ప్రభుత్వ న్యాయవాది శ్రీ రమేశ్ బాగోలికర్ నేడు ఒక దరఖాస్తును దాఖలుచేశారు.

గాంధీజీ హత్య కుట్ర సమాచారాన్ని రహస్యంగా వుంచాడన్న ఆరోపణ పై కేత్కర్‌పై విచారణ జరుపుతున్న జడిషియల్ మెజిస్ట్రేట్ శ్రీ ఆర్. పి. తొర్వేడే యీ డాక్యుమెంటులను కోర్టుకు పనిచేస్తేనే యీ కేసు విచారణ ఉత్తర్వులు జారీచేస్తే, కేసుపై విచారణను జనవరి రెండవ తేదీకి వాయిదా వేశారు.

పిండికూడు దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్, అప్లికేషన్‌కు సంబంధించి సాక్ష్యమివ్వేందుకు ఒక అధికారిని జనవరి 3 న కోర్టుకు పంపవలసిందిగా కోరుతూ బొంబాయి హైకోర్టు రిజిస్ట్రారుకు, కోర్టుతో బొంబాయి హైకోర్టు రిజిస్ట్రారుకు, కోర్టుకు ఎంపవలసిందిగా కోర్టులో దాఖలు చేసేందుకు ఒక అధికారిని జనవరి 17 న కోర్టుకు ఎంపవలసిందిగా కోరుతూ మహారాష్ట్ర ప్రభుత్వ హోం శాఖ కార్యదర్శికి సమన్లు జారీచేయవలసిందిగా శ్రీ వాగోలికర్ కోరారు

గాంధీజీ హత్య కుట్ర గురించి తనకు ముందుగా తెలుసునన్న కేత్కర్ ప్రసంగాన్ని విని పంపించినవారు పత్రికలలో ప్రకటించిన తరువాత 10 రోజులకు ప్రకటించిన తరువాత 10 రోజులకు ప్రకటించి పట్టి వత్తిడితావటంతో 1961 నవంబరు 24 న కోర్టులో మద్రాసులో పశ్చిమ నివాసంవల్ల క్రింద అరెస్టు చేయబడ్డారు

తన నిర్బంధానికి వ్యతిరేకంగా కేత్కర్ దాఖలు చేసిన రిట్ (హెబియస్ కార్పస్) పిటిషన్‌ను 1961 జనవరి 22 న బొంబాయి హైకోర్టు త్రోసివుచ్చింది. తరువాత ఆయన పట్టుకున్న రివ్యూ పిటిషన్‌ను కూడా ప్రభుత్వం తిరస్కరించింది.

కమ్యూనిజంపై మతాధిపతుల దండయాత్ర

వాటికన్‌నగరం డిసెంబరు 18

ఇటలీలో కమ్యూనిజాన్ని ప్రచారం చేయకుండ పోప్ పాల్ ఆశీర్వదించాలని కేథలిక్ మతాధిపతులు పెద్ద దండయాత్ర ప్రారంభించారు

"ఒక వ్యక్తి ఒకేసారి క్రైస్తవుడు మార్క్సిస్టుగా లేదనే ఇటలీవిషయం మహాసభ సోమవారం ప్రకటించింది. దేశంలో కాథలిక్కులు కమ్యూనిస్టుల మధ్య చిరకాలంగా పెరుగుతున్న అన్యహితసహకారానికి ఇదిపెద్ద సవాలు అని వాటికన్ పత్రిక పేర్కొన్నాయి మతాధిపతులు కమ్యూనిస్టు వ్యతిరేక దండయాత్రకు కమ్యూనిస్టు వారపత్రిక యునిటా నిందించింది ఇదికైస్తవ ప్రపంచపు స్వప్నాన్ని రాజకీయ కక్షలపై దాడులమైన దాడి" అని తెలిపింది

వచ్చే వసంతంలో జరిగే మునిసిపల్ ఎన్నికలలో చివరకు వాటికన్ సహకారంతో కమ్యూనిస్టుల పాలనకి వస్తుందని తమ పథకాలు అంచనా వేసి తెలిపారు పోప్‌లపట్ల ఉన్న ఈ సహకారికి కమ్యూనిస్టు పాలనను ఆగి ంచి తోసివేసి పోప్ స్వయంగా అన్నారు

లక్షల సంఖ్యలో కేథలిక్కులు కూడా కమ్యూనిస్టులకు ఓటేయకుండా రాజకీయంగా గత సంవత్సరాలలో జరిగిన కమ్యూనిస్టు పార్టీ పనితీరు యీ లక్ష్యాలు సాధించింది

ప్రసంగించిన ప్రభావశీలమైన దారి జాతీయ నాయకులు సిల్వియో మిలాసీ, ఆంటోనియో బిసిలు ఇటలీలో పార్టీ పాలనకు అడ్డుపడ్డారు

ఇటలీ రాజధాని రోమ్‌లోనూ కనీసం 50 శాతం ఓట్లతో పరోక్ష పెద్ద రాజకీయ పార్టీగా కమ్యూనిస్టుపార్టీ ఆవిర్భవించింది మరం కొద్దిమంది అధికార పార్టీకి కేవలం 38 శాతం ఓట్లు వచ్చాయి

యూరప్ కమ్యూనిస్టుపార్టీల మహాసభ

రుమేనియా తొడ్పాటు

బుకారెస్టు డిసెంబర్ 8

యూరప్ కమ్యూనిస్టుపార్టీల మహాసభ నిర్వహణకు జరుగుతున్న సన్నాహాలకు రుమేనియా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ పూర్తి సహకారం తొడ్పాటును ప్రకటించింది

అటువంటి మహాసభ విప్లవ కార్మికులు, ప్రజాతంత్ర, సామ్రాజ్యవాద వ్యతిరేక పార్టీలు శక్తుల మధ్య సహకారం, సంఘీభావం అభివృద్ధికి దోహదం చేయాలని కేంద్ర కమిటీ పూర్తిగా సమావేశానంతరం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రతి పార్టీ యొక్క స్వేచ్ఛ తమ రాజకీయసంతా రూపొందించుకునే హక్కు ప్రాతిపదికపై నూతన ఐక్యతకు మహాసభ దోహదం చేయాలని పూర్తి తెలిపింది

నూతన అంతర్జాతీయ ఆర్థిక, రాజకీయ వ్యవస్థ ఏర్పాటులో వర్ధమాన దేశాలతోపాటు రుమేనియా వుంటుందని సమావేశం ప్రకటించింది.

మాడ్రిడ్‌లో మేధావుల ప్రదర్శనపై పోలీసుల దాడి

మాడ్రిడ్, డిసెంబరు 18

మాడ్రిడ్‌లో జాతీయుత ప్రదర్శనకు అనుమతి నిరాకరించి స్పెయిన్ ప్రభుత్వం నిర్బంధించినప్పటికీ సమాచార టూరిజంశాఖ విడుదల అనంతరం మేధావుల ప్రదర్శనను పోలీసులు లాఠీలతో చెదరగొట్టారు

రాజకీయ ఖైదీలందరికీ స్వేచ్ఛ నివ్వాలని కోరుతూ 300 మంది లాయర్లు, జాతీయ కార్మికులు, జర్నలిస్టులు, సినీ నటులు, ప్రభుత్వోద్యోగులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు పోలీసులు రబ్బరు లాఠీతో దాడుతూండగా "క్షమాదానం స్వేచ్ఛ" అని మేధావులు నినాదాలిచ్చారు.

లైట్ల ధగధగలు తెచ్చిపెట్టే తంటా

గుయ్ఫ్ (ఒంటారియో, కెనడా)

డిసెంబర్ 18

దగదగలాడే నియాన్ బల్బులు ఒక ప్లోరోసెంట్ లైట్లమయమైన మార్కెట్లలో అందం, ఆకర్షణల కోసం తీర్చి దిద్దుతారు కాని అవి చేసే హాని యింతా అంతా కాదట గుయ్ఫ్ యూనివర్సిటీ శాస్త్రజ్ఞుడు డాక్టర్ జాన్ దేవిస్ చేసిన పరిశోధనలో తేలింది. యీ విషయం 3 సంవత్సరాలు క్రమించిన అనంతరం యీ విషయాన్ని కనుగొన్నారాయన

ప్లోరోసెంట్ లైట్లమధ్య ప్రసరించేకాంతి మూడు గంటలపాటు పాలమీద పడితే పాలరుచి మారిపోతుంది. రిబోఫ్లావిన్ (బి విటమిన్‌లో ఒక భాగం) విటమిన్ సి మాయమవుతాయి

రిబోఫ్లావిన్ యెక్కువగా పాలలో వుంటుంది కాబట్టి మనం తీసుకొనే ఆహారానికి సంబంధించి అధికంగా హాని జరుగుతుంది వెన్న, జున్ను, మీగడ, యితర కొవ్వు పదార్థాలు వున్న విటమిన్‌లు యీ లైట్లవల్ల నాశనం అవుతాయి. వెన్నతో వున్న విటమిన్లను యీ ప్లోరోసెంట్‌లైట్లు త్వరితగతిని నాశనం చేస్తాయట

ఫార్మసీ పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లోమా పరీక్షలకు ఫీజు

వాల్తేరు డిసెంబర్ 19

ఫార్మసీ పోస్టుగ్రాడ్యుయేట్, డిప్లొమా పరీక్షలకు ఫిబ్రవరి బదిన తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించి, దరఖాస్తులు పంపించాలని ఆంధ్ర యూనివర్సిటీ పరీక్షల కంట్రోలర్ తెలియచేస్తున్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు గట్టి చర్యలు: గుజరాత్ ప్రభుత్వానికి కేంద్రం సూచన

న్యూఢిల్లీ డిసెంబర్ 18

గుజరాత్ పరిస్థితి సున్నితమైనదని, శాంతి భద్రతల పరిరక్షణకు గట్టి చర్యలు తీసుకొనవలసిందిగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ ఓంమెహతా నేడు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

హింసాకాండవల్ల మామూలు ప్రజల జీవనానికి విఘాతం కలుగకుండా చూడ

అసిఫాబాద్ ఆర్. టి. సి. డిపో అధ్వాన్నస్థితి

అసిఫాబాద్, డిసెంబరు 18.

అసిఫాబాద్ ఆర్. టి. సి బస్టాండ్ నిత్యం రోజు రోజుకు అధ్వాన్నంగా తయారవుతున్నది. ఈ డిపోలో 30 బస్సులు మాత్రమే వున్నవి. స్పేర్ పార్టు లభ్యం కానందున ఇందులో అనేక బస్సులు మూలబడ్డాయి.

మిగిలిన బస్సులు కూడా రోజూ నడవబడతాయన్న గ్యారంటీ లేదు. పలితంగా ప్రయాణీకులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అకస్మికంగా అనేక సర్వీసులు రద్దు చేయబడుతున్నాయి.

బస్సులు నిర్ణీత వేళలకు నడపకుండా వుండడం మామూలై పోయింది.

ఈనెల 9 నుండి అసిఫాబాద్ నుండి మధ్యాహ్నం 2½ గంటలకు హైదరాబాద్ వెళ్ళవలసిన సర్వీసు రద్దు చేయబడింది. కొన్ని సందర్భాలలో ఈ రూటులో మామూలు సర్వీసులను నడుపుతూ ఎక్స్ ప్రెస్ సర్వీసుల చార్జీలను వసూలు చేస్తున్నారు.

అసిఫాబాద్-రాజూరా సర్వీసును మంద్రపూర్ వరకు పొడిగించవలసిన దిగా ఎంతో కాలం నుండి కోరడం జరుగుతున్నది. మంద్రిపూర్ మీదుగా నాగపూర్‌కు ఒక సర్వీసు నడపవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

బస్సుల సంఖ్యను పెంచుచే ప్రయాణీకుల వౌకర్యాలను మెరుగుపరచవలసిందిగా ఆదిలాబాదుజిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ ఏ నర్సయ్య ఒక ప్రకటనలో అధికారులకు విజ్ఞప్తి చేశారు.

టెండరు నోటీసు

Rc. No. 149 75 dated 18-12-75

ప్రకాశం జిల్లా - త్రోవగుంట గ్రామ పంచాయతీకి వీధి దీపముల ఇన్సులేటర్ - 2 అడుగుల ట్యూబ్ లైట్ - స్టార్టర్లు - చోకులు - వగైరా ఎలక్ట్రిక్ సామగ్రి వస్తువులు చేయుటకు డిసెంబరు ది 29-12-75 మధ్యాహ్నం 3-00 గంటల లోపున త్రోవగుంట గ్రామ పంచాయతీ ఆఫీసులో తీసుకొనబడును. డిపాజిట్టు రు 100/- లు వివరములు పంచాయతీ కార్యాలయములో తెలుసుకొనవచ్చును.

డి. వెంకటేశ్వరరావు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
గ్రామ పంచాయతి, త్రోవగుంట,
ఒంగోలు తాలూకా. 18-12-75

సముద్ర సరిహద్దుల పరిరక్షణ

కొఠారి వివరణ

కలకత్తా, డిసెంబరు 17

సముద్ర సరిహద్దులను పరిరక్షించగల శక్తి నౌకాదళానికున్నదని నౌకాదళాధిపతి అడ్మిరల్ యస్. యన్. కొహ్లి నేడు చెప్పారు.

సముద్రాలలో దూర ప్రాంతంనుండి గూఢచారిచర్యలు నిర్వహించే విమానాలు అవసరం వున్నదని నౌకాదళానికి ఈ విమానాలను సమకూర్చియుంచ ఉద్యోగ తీసుకొనుచున్నవని ఆయన చెప్పారు.

అండమాన్ దీవులకు వెళుతూ ఇక్కడ విమానాశ్రయంలో పత్రికల వారితో మాట్లాడుతూ ఆయన పై విషయం చెప్పారు.

హిందుమహాసముద్ర తీరప్రాంతదేశాలు ఇటీవలఅత్యంత ఆధునాతనమైన సబ్ మెరిన్‌లను సమకూర్చుకొంటున్నాయి. భారతదేశం వివిధ రకాల నౌకలను నౌకల్నిర్మిస్తున్నప్పటికి సబ్ మెరిన్‌లను తయారుచేయటంలేదు. దేశంలో సబ్ మెరిన్‌లను తయారు చేయాలనే సాంకేతిక పరిజ్ఞానం లభ్యం కాగలదని ఆయన చెప్పారు.

సముద్రాలను పరిరక్షించేందుకు నౌకాదళ అవసరాలను గుర్తించడం జరుగుతున్నదని చెప్పారు.

మజగాన్ రేవులో తయారు చేయబడిన ఫ్రిగేట్లు బాగా పనిచేస్తున్నవని చెప్పారు.

ఇండ్లస్థలాల పట్టాలకై విజ్ఞప్తి.

గుంటూరు, డిసెంబరు 17

గుంటూరు జిల్లా పినకొండ పట్టణ ప్రతిపాయకుంటలో కమ్యూనిస్టుపార్టీ మాజీ సేవ సమితి - పి 570 యిండ్లతో కాలనీని నిర్మించాడు

ఈ కాలనీని రెండు భాగాలుగా విభజించి ఒక దానికి డాంగే నగర్ అని రెండవదానికిఇందిరానగర్ అనిపేరు పెట్టారు

ఈకాలనీలో హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల్లో, అగ్రకులాలవారు కూడ నివసిస్తున్నారు.

బహుశా యీ కాలనీఆంధ్రప్రదేశ్ లోకల్లా పెద్దది

దీని నిర్మాణానికు సహకరించిన జిల్లా కలెక్టరుకు తమ కృతజ్ఞతలు తెలిపారు.

కాని యీ కాలనీ ప్రజలకు యింతవరకు ఇండ్లస్థలాల పట్టాలివ్వలేదు కనుక ప్రభుత్వాధికారులు వెంటనే వీరికి పట్టాలు యివ్వవలసి దిగా కోరుతున్నారు.

(వి. వి)

జిల్లా గ్రంథాలయ సంస్థ గుంటూరు.

టెండరు నోటీసు

ఈ క్రింది పనులు 23-1-1976 సాయంత్రం 4 గంటల లోగా టెండర్లు కోరబడుచున్నవి డిపాజిట్ 1%.

వ.నెం.	పని వివరణ	ఎస్టిమేటు
1	స్టాన్ డీజిల్ ఇంజన్ మార్చు రిపేరు	రు. 32 000/-
2.	మైక్ లౌడ్ స్పీకరు, రికార్డు ప్లేయర్	2,500/-
3.	క్రాఫ్ట్ వీలింగ్ ఫ్యాన్-3	1 500/-
4.	బ్యూల్ లైట్లు-8	400/-
5.	నిర్బంధికి దుస్తులు	2 000/-

ఇతర వివరాలు ఆఫీసులో తెలుసుకోవచ్చును.

ఇట్లు,
వెలగా వెంకటప్పయ్య,
కార్యదర్శి, గుంటూరు
ది. 16-1-75

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. కార్యాలయం అనంతపురం డివిజన్, అనంతపురం - 515001.

చిట్ టెండర్ నోటీసు

ఈ క్రింద తెలియచేయబడిన పనులకు రిజిష్టర్ చేయబడిన [third] క్లాస్ కంట్రాక్టర్లనుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి డబ్ల్యు. డి (బి. బి) అనంతపురం డివిజన్, అనంతపురం వారిచే 30-12-75 సాయంత్రం 3 గంటలలోపల అనంతపురంకార్యాలయమునకు చేరునట్లుగా సీల్డ్ చేయబడిన టెండర్లు తీసుకోబడితాయి 30-12-75 సాయంత్రం 3.30 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి డబ్ల్యు డి చే టెండర్లు తెరువబడితాయి.

1. పనిపేరు: అనంతపురంజిల్లా, గుత్తితాలూకా ఉరవకొండ సబ్ తాలూకా ఉరవకొండ గ్రామం ఎమ్మెల్యే గండికోట చెరువు పూడికతీత.
2. ఇయం డి. రు 6000 (అరువేల రూపాయలు)
3. కంట్రాక్టు పద్ధతి: లెస్సు కాంట్రాక్టు
4. పూర్తిచేయవలసిన కాలం: 12 మాసాలు
5. దరఖాస్తు చేయవలసిన ఆఖరు తేదీ 22-1-75
6. టెండర్ షెడ్యూల్‌లు తారీకు చేసిన కాలం: 27-12-75 నుండి 30-12-75
7. ప్రతి టెండరు షెడ్యూలు ధర:

(i) ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి డబ్ల్యు డి అనంతపురం డివిజన్ అనంతపురం పేర 882 క్యాష్ రెమిటెన్సీ డబ్ల్యు డి 111 ఓ.ఆర్. పద్దు క్రింద టెండరు షెడ్యూల్ ధరకు రు 60 (అరవై రూపాయలు) చలానా.

(ii) 040 జనరల్ పెర్సిటాక్స్ పద్దు క్రింద పేర్సిటాక్స్‌కు రు 2.50 (రెండు రూపాయలు యాభై పైసలు) చలానా.

1 పైన తెలియచేసిన క్లాసును ధృవపరిచే పత్రాన్ని టెండరు షెడ్యూలు కోసం పంపే దరఖాస్తుతో పాటు జతచేయాలి.

2 పైన తెలియచేసిన కాలంలో కార్యాలయం పనిగంటల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ పి డబ్ల్యు డి (బి. బి.) కార్యాలయం అనంతపురం డివిజన్, అనంతపురం నుండి టెండరు షెడ్యూల్స్ పొందవచ్చు

3 పైన తెలియచేయబడిన పనికి లారీలు, టిప్పర్స్ యితర యంత్రాలులాంటి అవసరమైన తగు సంఖ్యలోగల యంత్రాలను కాంట్రాక్టర్లు వద్ద వుండాలి.

4. టెండరు షెడ్యూల్స్ షరతులన్నింటినీ కంట్రాక్టర్లు తీర్చాలి.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. డబ్ల్యు. డి.
అనంతపురం డివిజన్, అనంతపురం

D1PR 1575 75

భజరంగ్ జూట్ మిల్లు సిబ్బంది వేతనాల పెంపు

గుంటూరు, డిసెంబరు 17

స్థానిక శ్రీ భజరంగ్ జూట్‌మిల్లులో పని చేస్తున్న వుద్యోగులకు జూట్‌మిల్స్ వేతన కమిటీ నిర్ణయానుసారం 974 నవంబరు నుండి మూలవేతనంలో 20 రూపాయలు, గత అగస్టు నుండి రు 33.50 పైసలు కరువు భత్యం - మొత్తం రు. 73.50 పైసలు పెంచుటకు మిల్లు యాజమాన్యం అంగీకరించి ఒప్పందంపైన ఈనెల 11వ తేదీన సంతకాలు చేశారు.

సిబ్బంది వేతనాలు పెంచాలని స్టాఫ్ యూనియన్ (ఎఐటియుసి) జరిపిన సంప్రదింపులు ఫలించనందున యీనెల 10 వ తేదీన స్టాఫ్ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు.

ఈనెల 11 వ తేదీన జూట్‌మిల్ యాజమాన్యం మొండివైఖరి అవలంబించగా పుర్యోగులు సమీపంలోని గైడ్‌హౌజ్‌లోకి వెళ్ళి పనిచేయని స్టాఫ్‌పనులు తామే నిర్వహించి ఉద్యోగులను విడుదల్చాలనుకున్న ప్రయత్నించారు. ఆ ప్రయత్నాన్ని ఫలించనందున యాజమాన్యం మిల్లును లేఆఫ్ ప్రకటించింది అందుచు మిల్లు కార్మికులు జూట్‌మిల్లు వర్కర్సు యూనియన్ నాయకత్వాన లేఆఫ్ వ్యతిరేకించాలని డిమాండ్ చేసింది

అన్ని పనులు మిల్లు యాజమాన్యం 11 వ తేదీ రాత్రి 12 గంటకు సంప్రతింపులకు అంగీకరించి ఒప్పందం చేసుకున్నారు

సంప్రతింపులలో యూనియన్ తరిపున ప్రధాన కార్యదర్శి శ్రీ యమ్ జి మోహన్ రావు, యూనియన్ నాయకులు శ్రీయుతులు బి రామారావు కె సాంబశివరావు మున్నగువారు పాల్గొన్నారు. - మేనేజ్‌మెంటు తరిపున పర్సనల్ మేనేజర్, ప్రభుత్వం తరిపున అప్రెంటీ కమిషనరు అఫ్ లేబర్ హైదరాబాద్, శ్రీదాల్ డిప్యూటీ కమిషనర్ అఫ్ లేబర్ శ్రీ పట్టాభిరామయ్య, ఇండస్ట్రియల్ రిలేషన్స్ ఆఫీసర్లు శ్రీయుతులు భాస్కర రామ్మూర్తి, నాగభూషణం పాల్గొన్నారు. (వి. వి)

ప్రముఖ న్యాయవాది నంబియార్ మృతి

మద్రాసు, డిసెంబరు 18

ప్రముఖ రాజ్యాంగవేత్త న్యాయవాది శ్రీ యం. కె నంబియార్ నేటి ఉదయం ఇక్కడి మృతి చెందారు.

ఆయన వయస్సు 78 సంవత్సరాలు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది.

ఆయనకు భార్య, నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు

రాచికుటుంబరావు మృతి

పల్లపల్లి, డిసెంబరు 18

దివి తాలూకాకు చెందిన రాచికుటుంబరావు గత ఆగస్టు నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఈరోజు నాయంత్రం 5 గంటలకు మృతి చెందారు.

ఈయన వయస్సు 40 సంవత్సరాలు వీరికి భార్య, వృద్ధురాలైన తల్లి వున్నారు.

ఈయన పేద రైతు కుటుంబంలో జన్మించి విద్యార్థి దశనుండి అభ్యుదయ ఉద్యమాల్లోకి అక్కడ నుండి కమ్యూనిస్టు పార్టీకి అన్నివిధాలా అండదండలు చేకూర్చారు.

వ్యవసాయం రాచివారిపాలెంలో యువ జనులను ఉత్తేజ పరుస్తూ కమ్యూనిస్టుపార్టీ నడిపిన ఉద్యమాల్లో చురుకుగా వాల్గొనే వారు.

వీరి మరణానికి దివితాలూకా కమ్యూనిస్టు సమితి తీవ్ర విచారాన్ని తెలియచేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నది

కేరళ కాంగ్రెసు, ఐక్యసంఘటనల మధ్య అంగీకారం

తిరువనంతపురం, డిసెంబరు 18

కేరళ మంత్రివర్గంలోకి కేరళ కాంగ్రెసు అభ్యర్థులను చేర్చుకొనే విషయంపై పాలక వర్గ ఐక్యసంఘటన, కేరళ కాంగ్రెసు నాయకులమధ్య నేడు అంగీకారం కుదిరింది.

దీనితో కేరళలోని ఐక్యసంఘటన మంత్రి వర్గ విస్తరణకు యిప్పుడు మార్గం సుగమమయింది.

ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమేనన్‌లో సహా ఐక్య సంఘటన నాయకులు, కేరళ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె యమ్ జార్జి నాయకత్వం క్రింద కేరళ కాంగ్రెసు ప్రతినిధులు నేటి రాత్రి సమావేశం ఒక గంటసేపు ముఖ్యమంత్రి అధికార నివాసంలో సమావేశమై, కేరళ కాంగ్రెసు అభ్యర్థులను మంత్రివర్గంలో చేర్చడానికి సందర్భంగా కొన్ని సమస్యలపై అంగీకారానికివచ్చారు.

తాము ఒక అవగాహనకు వచ్చామనీ, తమ చర్చలు బాగానే ముగిశాయనీ తర్వాత అనంతరం ముఖ్యమంత్రి విలేకరుల వారితో చెప్పారు

కొత్త సంవత్సరం రాకముందే కేరళ కాంగ్రెసు మంత్రులు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆయన చెప్పారు.

అందరికీ వీలుగావుండే ఒక తేదీ నిర్ణయిస్తానని, అలాఅనడాన్ని ప్రమాణ స్వీకారం చేస్తారని అన్నారు.

దినపత్రికల రేట్లు పెంచరాదని ఉత్తరువు

4 ప్రముఖ పత్రికలకు

న్యూఢిల్లీ, డిసెంబరు 18

స్టేట్స్‌మన్ (కలకత్తా, న్యూఢిల్లీ), ఆనందబజార్ పత్రిక, అమృతబజార్ పత్రిక (కలకత్తా) హిందుస్తాన్ టైమ్స్ (న్యూఢిల్లీ) యీ నాలుగు పత్రికల ప్రచురణ కర్తలు గుత్త సంస్థలకోసం కమిషన్ జారీచేసిన ఉత్తరువును అంగీకారం తెలియజేశారు.

ఆ పత్రికల ప్రచురణ కర్తలు ఒక అవగాహనకు వచ్చినగాని లేక గుత్తసంస్థల నిరోధక చర్యల చట్టం సెక్షన్ 10 (ఎ), (4 37 మేరకు నిర్బంధవ్యాపార పద్ధతులు అమలు జరుపుతున్నందున, విచారణ ఉత్తరువులు జారీచేయబడిన సంస్థలతో కలిసికాని, పత్రికల ధరలను పెంచరాదని నిషేధిస్తూ ఉత్తరువు జారీ చేసింది.

పైనాలుగు పత్రికల ప్రతినిధులతో రాబోయే 14 ప్రముఖ ఇంగ్లీషు దినపత్రికలకు కమిషన్ నోటీసులు జారీచేసింది. వీటితోపాటు ఇండియన్ అండ్ ఈస్టర్న్ న్యూస్ పేపర్ సొసైటీ తమ పత్రికలధరలను గత ఆగస్టులో పెంచ వేసినందుకు కమిషన్ నోటీసులు జారీచేసింది.

ప్రధానితో వెంగళరావు భేటీ.

న్యూఢిల్లీ, డిసెంబరు 18

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె వెంగళరావు నేడక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకున్నారు.

రాష్ట్రంలోని సాధారణ రాజకీయ పరిస్థితులను వివరించి. జనవరిలో తేదీన విశాఖలో జరిగే 63 వ భారత సైన్సు కాంగ్రెస్ ప్రారంభోత్సవానికి ప్రధాని రాకకు సంబంధించిన వివరాలపై అమెతో చర్చించినట్లు ఆయన పత్రికలవారికి చెప్పారు.

మీ సాక్రిందనిర్బంధం సవాలుకు అతీతం

సుప్రీంకోర్టులో నిరేన్ డెవాదన

న్యూఢిల్లీ, డిసెంబర్ 18

రాజ్యాంగంలోని 359 ఆర్టికల్ క్రింద రాష్ట్రపతిచే తర్వు అమలులో ఉన్నంతకాలం ఆంతరంగిక భద్రతాచట్టం క్రింద నిర్బంధాన్నవట్టడ్డుల్లంఘనగ ఉన్నప్పటికీ, డిటెన్యూలు సవాలు చేయటానికి వీలులేదని అటార్నీ జనరల్ నిరేన్ డే సుప్రీంకోర్టులో తెలియచేశారు.

ఆర్టికల్ 21 క్రింద వ్యక్తి స్వేచ్ఛ హక్కును పునరుద్ధరించేందుకు హెబియస్ కార్పస్ పిటిషన్‌లను అనుమతించటంపై శ్రీ డే తమ వాదనలను పూర్తిచేస్తూ పై విధంగా అన్నారు. భద్రతాచట్టాన్ని ఉల్లంఘించి డిటెన్షన్ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయిని, ఎందుకంటే డిటెన్షన్‌కు ఎటువంటికారణాలు లేవని, అందువల్ల తమ నిర్బంధం దుర్వు లోకాదినదనూ కొంతమంది డిటెన్షన్ ఉత్తర్వులను సవాల్ చేసినందున, సుప్రీం కోర్టును ప్రభుత్వం అప్పీలు చేసుకోవలసి వచ్చిందని శ్రీ డే అన్నారు.

అంతరంగిక భద్రతకు సంబంధించి అంశాలు, దేశంలో వున్న పరిస్థితులు తమకు తెలుసుకాబట్టి వాటినిబట్టి ప్రభుత్వం పోతుందని శ్రీ డే అన్నారు. దేశంలోని వ్యక్తులు కొన్ని కార్యకలాపాల దృష్ట్యానేగాక కొన్ని విదేశ శక్తుల దృష్ట్యా కూడ దేశ భద్రతకు ముప్పు వచ్చిందని ప్రభుత్వానికి తెలుసనీ, అందువల్లనే అత్యవసర పరిస్థితి ప్రకటించవలసి వచ్చిందని శ్రీ డే తెలిపారు.

గూఢచారి సేకరించిన సమాచారంపైనే గాక, వివిధవర్గాలు అందచేసిన సమాచారంపై ప్రభుత్వం ఆధారపడుతుందని, యీ విషయాలను న్యాయమూర్తులకుకూడా తెలియచేయడం జరగదని న్యాయమూర్తి శ్రీ బేగ్ వేసిన ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ డే చెప్పారు.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 359, క్రింద రాష్ట్రపతి ఉత్తర్వులు చేసిన దృష్ట్యా కోర్టులో దరఖాస్తులు పెట్టే అవకాశంలేదని తర్వులో స్పష్టంగా వున్నదన్నారు.

హైకోర్టుల ముందువున్న అన్ని కేసులలోను రాష్ట్ర ప్రభుత్వమే డిటెన్షన్ ఉత్తర్వులు చేసిందిగాని ప్రైవేటు హోదాలో ఎవ్వరికి చేయలేదన్నారు అందువల్ల ఎగ్జిక్యూటివ్ చర్యకువ్యతిరేకంగా వ్యక్తిస్వేచ్ఛ హక్కును పునరుద్ధరించ వలసిందిగా కోరే హక్కును నిషేధించడం జరిగింది అని శ్రీ డే వివరించారు.

కర్నాటక, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌ల హైకోర్టులు డిటెన్షన్‌కు అనుకూలంగా తీర్పు చెప్పే సమయంలో ప్రాథమిక అంశాన్ని నిర్ణయించడంలోనే పొరపాటు చేశాయన్నారు.

అరబ్ లపట్ల సరైన భారత విధానం

న్యూఢిల్లీ, డిసెంబరు 18

అరబ్ ప్రపంచంపట్ల భారత వైఖరిని మించిన సరైన, విజ్ఞతగల, ప్రయోజనకరమయిన విధానం మరొకటిలేదని ప్రధాని ప్రత్యేక దూత మహమ్మద్ యూనస్ అన్నారు.

ఇటీవలనే అరబ్ దేశాలలో పర్యటించి వచ్చిన యూనస్ ఢిల్లీ ప్రెస్ క్లబ్ సభ్యులనుద్దేశించి "భారత అరబ్ సంబంధాలలో కొత్త ధోరణులు "అనే అంశంపై నిన్న ప్రసంగించారు భారత స్నేహంపట్ల అరబ్‌లు గౌరవిస్తున్నారనీ, ఈ విషయంలో పశ్చిమ దేశాల దుష్ప్రచారంవల్ల జాగ్రత్తగా మెలగాలని హెచ్చరించారు.

"డాక్టర్లు, ఇంజనీర్లు, వాస్తుశిల్పులు అరబ్ దేశాలకు పెద్ద సంఖ్యలో వెళ్ళి వారి పునర్నిర్మాణ కార్యక్రమాలకు తోడ్పడారి అంతేగాక ధనంతో భారత్‌లో గానీ ఇతర దేశాల్లోగానీ పంయుక్తంగా పరిశ్రమలు స్థాపించవచ్చు. వందలాది కోట్ల రూపాయలున్న ముస్లిం హిందూ దేవాదాయ నిధులను ప్రయోజనకరమైన కార్యకలాపాలకు మళ్ళించాలన్నారు.

కశ్మీర సమస్యపట్ల అనుభవించిన భారత్ అరబ్‌ల బాధలను అర్థం చేసుకుంది. పాలస్తీనాలో యూదులు జీవించాలనుకుంటే మంచిదేనని, కాని పాలస్తీనాను వారు కబళించాలనుకుంటే అరబ్‌లు ప్రతిఘటిస్తారనీ, మహాత్మా గాంధీ 1936 లోనే స్పష్టం చేశారు పాలస్తీనా అరబ్‌ల దుస్థితిని సమర్థవంతంగానే వాటి చెప్పారు అని యూనస్ అన్నారు.

రైతాంగ సమస్యల పరిష్కారానికి సంఘటితకృషి

శ్రీ వంకా విజ్ఞప్తి

పెదనిండ్రకొలను, డిసెంబరు 17

కౌలుదారు ఏరియాలోని హైవేటిలు వ్యక్తిగంగా పని చేయటానికి, ఈ ఏరియాలోని భూమి పేదలకు దక్కాలన్న, మధ్య దళారీ తనమునుండి హైవేటిలను కాపాడాలంటే వ్యవసాయ కార్మికులు కౌలుదారు ఏరియా రైతులంతా సంఘటితమై పోరాడాలని అప్పుడే పెదనిండ్రకొలను - కౌలుదారు అగ్రిస్వే రైతుల సమస్యలు పరిష్కార మవుతాయని రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు ఆనందరావు సభ్యులు శ్రీ పంకా సత్యనారాయణ ఈ నెల 14 న పెదనిండ్రకొలనులో జరిగిన సభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

ఈ ఏరియాలో పోరాడే రైతాంగానికి కూలీలకు కమ్యూనిస్టు పార్టీ దోడ్డ ఉంటుందని అన్నారు సభకు శ్రీ పద్మిరాల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు

పశ్చిమ గోదావరిజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఇందుకూరి సుబ్బరాజు మాట్లాడుతూ దేశంలో అత్యవసర పరిస్థితికి దారితీసిన పరిస్థితులను, 20 అంశాల కార్యక్రమాన్ని అందరు జరుపుకోవాలనుకు ప్రజలంతా దక్కించ రావాలని అన్నారు.

రాష్ట్ర రైతుసంఘ నాయకులు శ్రీ సంపత్ అప్పారావు మాట్లాడుతూ కౌలు ఫిక్స్ స్వే రైతుల సమస్యలపై కొంతమంది స్థానిక పేద ప్రజలలో లాగదా పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని, కమ్యూనిస్టుపార్టీ ఇలాంటి వాటిని ఎదుర్కొంటుందని కౌలుదారు ప్రాంత రైతులు, భూమిలు కమ్యూనిస్టుపార్టీ పనుక బక్కింగా ఉండాలన్నారు శ్రీ కొత్త వంద్రరావు 20 అంశాల కార్యక్రమం అమలుకు పార్టీ నడిపిన ఉద్యమాల వివరాలను సభలో వివరించారు

వత్తుపల్లిలో కొత్తగా హమాలీ సంఘం

ఖమ్మం, డిసెంబరు 17

ఇటీవల ఖమ్మంజిల్లా సత్తుపల్లిలో శ్రీ అనంతరాములు అధ్యక్షతన హమాలీ కార్మికుల సమావేశమై కొత్తగా కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

షేక్ మహమ్మద్‌ను అధ్యక్షులుగా రావి వీరవెంకయ్యను కార్యదర్శిగా, షేక్ భాదరిను కోశాధికారిగా ఎన్నుకున్నారు.

షేక్ మీరా సాహెబ్ వందన సమర్పణతో సభ ముగిసింది.

అంబాజీపేటలో రు. 21 వెలు చోరీ

అంబాజీపేట, డిసెంబరు 19

తూర్పు గోదావరిజిల్లా అమలాపురం తాలూకా అంబాజీపేట గ్రామంలో యీ నెల 2 న శ్రీ వెదుళ్ళపల్లి సత్యనారాయణమూర్తి అనే చిన్నగొల్ల చేతిలోనుంచి ఘుబురాడు 21 వెలు రిజ్జువున్న సంచిని గుర్తు తెలియని వ్యక్తి లాక్కొని పారిపోయాడు యీ సంఘటన రాత్రి 7 30 గంటల ప్రాంతంలో జరిగింది శ్రీ చిన్నగొల్ల మెయిన్ రోడ్‌లో గల తన కొబ్బరికాయల దుకాణంనుండి డబ్బుతో ఇంటికి తిరిగి వస్తుండగా యీ సంఘటన జరిగింది. శ్రీ చిన్నగొల్ల తన ఇంటిలో ప్రవేశించబోతున్న సమయంలో యీ ఘటన జరిగింది ఇదివరలో ఒకసారి ఇదే వ్యక్తిని మోసగించుటకు ప్రయత్నం జరిగింది కాని విఫలమయింది. యీ సంఘటనతో స్థానికులైన వ్యాపారస్తులు చాలా ఆందోళన చెందుచున్నారు. యీ కేసుయందు వెంటనే అంబాజీపేట పోలీసువారికి ఫిర్యాదు చేశారు అమలాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. అప్పలకొండ పర్యవేక్షణలో కేసు దర్యాప్తు జేస్తున్నారు. అనుమానితులను అరెస్టుచేశారు దర్యాప్తు కొనసాగుతూంది. (వి. వి.)

సభలు-సమావేశాలు

